## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బీ, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, జనవరి 2, 2026 పేజీలు: 7





# మున్సిపోల్స్ జోష్

**కామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)**
గ్రామపంచాయతీ ఎన్నికలు ముగియడంతో పల్లెల్లో రాజకీయ వేడి తగ్గింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు ప్రారంభించడంతో అందరి ద ృష్టి మున్సిపాలిటీలపై పడింది. ఎన్నికల కమిషన్ జనవరి 10 నాటికి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో తుది ఓటరు జాబితాలను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించింది. గురువారం అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ముసాయిదా ఓటరు జాబితాలను విడుదల చేశారు. గత సంవత్సరం అక్టోబరు 1 నాటి డేటా ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు జాబితాల ఆధారంగా ముసాయిదా ఓటరు జాబితాలను ప్రకటించారు. వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియ చేపడుతున్నారు. జనవరి 1న అభ్యంతరాలను




-మిగతా 2లో..

విద్యార్థులు అభ్యాస సామర్థ్యాలను

## సాధించడమే లక్ష్యం

### సబ్‌కలెక్టర్ వికాస్ మహతో



**బోధన్ జనవరి 01 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సందర్శించారు. ఈ సందరరేగా పాఠశాలలో అమల వుతున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం పై సమగ్రంగా పరిశీలన చేశారు. విద్యార్థుల బేస్‌లైన్, మిడ్‌లైన్ అంచనాల్లో ప్రదర్శనను సమీక్షించిన సబ్ కలెక్టర్, విద్యా ర్థులతో నేరుగా పరస్పర చర్య జరిపి పరీక్షలు నిర్వహి ంచారు. అనంతరం జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థుల విద్యా స్థాయిని అంచనా వేశారు. పరీక్షల లో ప్రదర్శన ఆధారంగా విద్యా ర్థులను మూడు విభాగాలుగా విభజి ంచారు. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులు,పియర్ లెర్నర్స్ (సహ విద్యార్థుల సహాయంతో నేర్చుకునే విద్యార్థులు), ఉపా ధ్యాయుల సహకారంతో నేర్చుకో వాల్సిన విద్యార్థులు, మూడవ గ్రూప్‌కు చెందిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా సి-గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించి, వారిలో అవసరమైన కనీస సామర్థ్యాలు పెంపొ ందిం చేలా బోధన చేపట్టాలని సూచిం చారు. 2026 మార్చి నాటికి సి-గ్రేడ్ విద్యార్థులు కనీస అభ్యాస సామర్థ్యాలను సాధించడమే లక్ష్య ంగా ఉపాధ్యాయులు సమష్టిగా క ృషి చేయాలని ఆదేశించారు.

## కారు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలం రెడ్డి పేట్ గ్రామానికి చెందిన గోపు నరేష్ (28) గురువారం ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో తన సొంత కారులో బిక్కనూర్ మండల కేంద్రం నుంచి కామారెడ్డి కలెక్టరేట్ ముందు నుండి అశోక్ నగర్ కి వెళ్తుండగా మార్గమధ్యలో కలెక్టరేట్ టర్నింగ్



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## తప్పించేందుకు యత్నించి..



కామారెడ్డి, జనవరి 01: న్యూ ఇయర్ వేళ.. పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు కారు ఆపినా.. ఆగకుండా అధిక వేగంగా వెళ్లి ఒక యువకుడు ప్రాణాల

-మిగతా 2లో..

# మున్సిపోల్స్ జోష్

స్వీకరించి 5న రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి, వాటిని పరిష్కరిస్తారు. జిల్లా స్థాయి రాజకీయపార్టీల ప్రతినిధులతో జనవరి 6న సమావేశం నిర్వహిస్తారు. వారి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించి, పరిశీలించి ఓటర్ల తుదిజాబితాను జనవరి 10న ప్రకటిస్తారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ ప్రారంభించడంతో పట్టణాలు, నగరాల్లో రాజకీయం వేడెక్కింది.

**ఊపందుకున్న రాజకీయాలు**


జనవరి 10 తర్వాత ఎప్పుడైనా మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశముందని, ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు నిర్వహిస్తారని ప్రచారం జరగుతోంది. దీంతో ఒక్కసారిగా పట్టణాలు, నగరాల్లో ఎలక్షన్ జోష్ నెలకొన్నది. మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తోపాటు ఎంఐఎం ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించిన కాంగ్రెస్ పురపాలక సంఘాల్లోనూ ఆధిపత్యం చాటుకోవాలని ప్రయత్నిస్తున్నది. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లు తమవైపే ఉన్నారని మెజార్టీ స్థానాలను, మున్సిపాలిటీలను సాధించుకుంటామన్న ధీమా బీజేపీలో వ్యక్తమవుతున్నది. బీఆర్ఎస్ కూడా అంతే ధీమాతో ఉన్నది.

**ఫ్లెక్సీలతో ఆశావహుల ప్రచారాలు**

పార్టీల నుంచి టికెట్లను ఆశిస్తున్న ఆశావహులతోపాటు, స్వతంత్ర అభ్యర్థులు అప్పుడే ప్రచారాన్ని మొదలు పెట్టారు. డిసెంబరు 30న ముక్కోటి ఏకాదశి, జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం, సంక్రాంతి, ఇదే నెల 26న గణతంత్ర దినోత్సవం ఉండడంతో కరీంనగర్, ఇతర మున్సిపాలిటీల్లో ఆశావహులు పెద్ద ఎత్తున ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో ఉంటున్నామనే సంకేతాన్ని ఇచ్చారు. ముక్కోటి ఏకాదశి రోజున ఆలయాల వద్ద, నూతన సంవత్సరం సందరరేగా బుధవారం రాత్రి, గురువారం రెండు రోజులు డివిజన్లలో, ప్రధాన కూడళ్లలో కేక్‌లు కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేస్తూ ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు.

# కారు ప్రమాదంలో వ్యక్తి మృతి

వద్ద పొగ మంచు కారణంగా రోడ్డు సరిగా కనిపించక, కారు అదుపుతప్పగా ఎదురుగా ఉన్న బండరాయికి ఢీకొట్టగా కారు మల్టీ అవడం జరిగింది. వెంటనే వెనకాలనే కారు లో వస్తున్న అతని బావమరిది సాయి కృష? అనే వ్యక్తి వెంటనే నరేష్ ని మెడికేర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడు. ఇట్టి విషయంపై సాయి కృష? ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగింది.





ఏకైక కుమార్తె వివాహం గత సంవత్సరం జరగగా, బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు అదుపుతప్పి తన అల్లుడు అక్కడికక్కడే మరణించడంతో భిక్కనూరు పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సర్పంచ్ ఇంట్లో విషాదం

**- అర్ధరాత్రి కారు అదుపుతప్పి దుర్మరణం**

**- పెళ్లయిన సంవత్సరానికి అనంత లోకాలకు**

భిక్కనూరు: మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ల

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు తప్పించేందుకు యత్నించి..

మీదకు తెచ్చుకున్నాడు. ఈ ఘటన కామారెడ్డిలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న గోపు నరేశ్ (30) ఈ విషయాన్ని గుర్తించాడు. అతడి వాహనాన్ని పోలీసులు ఆపే ప్రయత్నం చేశారు. కానీ కారు వేగాన్ని పెంచి ముందుకు దూసుకు వెళ్లాడు.ఆ వేగంతో సమీపంలోని బండరాయికి వెళ్లి కారు బలంగా ఢీ కొట్టాడు. దీంతో కారు బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న గోపు నరేశ్ అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు వెంటనే స్పందించి .. కారులోని అతడిని బయటకు తీశారు. కానీ అప్పటికే అతడు మరణించినట్లు పోలీసులు గుర్తించారు. అతని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి స్వస్థలం రామారెడ్డి మండలం రెడ్డిపేట్‌గా పోలీసులు గుర్తించారు. నరేశ్ కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 01. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండల కేంద్రంతో పాటు పాల్వంచ మండలంలో గల ప్రైవేట్ పాఠశాలలు సెయింట్ జాన్స్. ఆర్ ఆర్ హై స్కూల్,శ్రీ కాకతీయ,అబాకస్ పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు తల్లిదండ్రులకు రోడ్డు ప్రమాదాల గురించి హెల్మెట్ ధరించడం గురించి సీట్ బెల్ట్ ధరించడం గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు అలా తెలియజేయడం వల్ల తల్లిదండ్రులు పిల్లల మాటలను గౌరవించి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తారని తెలిపారు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మరియు కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులైన రఫీ, ఇర్షాద్ ఏఎంవిఐ పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్డు ప్రమాదాలు రోడ్డు భద్రతా వారోత్సవాల గురించి వివరించారు అలాగే పాఠశాలల యాజమాన్యాలకు విద్యార్థుల భద్రత గురించి బస్సుల గురించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ నరేందర్ రెడ్డి , సెయింట్ జాన్స్ శ్రీకాంత్ గౌడ్,శ్రీ కాకతీయ రాంరెడ్డి అబాకస్ రఘు పాల్గొన్నారు.



# ఫేషియల్ రికగ్నిషన్‌తో హాజరు తప్పనిసరి



## కాంప్లెక్స్ హెచ్ఎంలతో ఎంఈవో శ్రీహరి కఠిన రివ్యూ

గాంధారి, జనవరి 1 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని ఐదు కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు మరియు రిసోర్స్ పర్సన్‌లతో మండల విద్యా అధికారి వి. శ్రీహరి గురువారం మండల విద్యా వనరుల కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల విద్యా నైపుణ్యాల అభివృద్ధి, అభ్యాస ఫలితాల్లో పురోగతి సాధించే దిశగా ప్రతి ప్రధానోపాధ్యాయుడు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుజాత, శ్రీనివాస్, రంగారావ్, కుమారస్వామి, మండల సిబ్బంది గంగా ప్రసాద్, షాహెద్, సాయిలు పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించిన స్నేబంధ సిండికేట్ సభ్యులు

**రాజంపేట జనవరి 01 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రానికి చెందిన స్నేబంధ సిండికేట్ సభ్యులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ శక్తిపీఠాలలో ఒకటైన పవిత్ర శ్రీ జోగులాంబ అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన సంవత్సరంలో నూతన విజయాలు, శాంతి, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి దేవస్థానానికి సంబంధించిన పురాణ ప్రాధాన్యత, క్షేత్ర మహత్యం, అమ్మవారి అవతార విశిష్టతలపై ఆలయ అర్చకుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవస్థానం చరిత్ర ఎంతో విశిష్టమైనదని, భక్తుల కోరికలు నెరవేరే మహాశక్తి పీఠమని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేబంధ సిండికేట్ సభ్యులు విజయ్ కుమార్, మచ్చ భాస్కర్, బుర్ర నరేష్ గౌడ్, బద్రి స్వామి, జె. శ్రీకాంత్, కె. నాగరాజ్, పందుల చిన్నస్వామి, ఎం. నవీన్ కుమార్, ఎం. కిరణ్ కుమార్, సుతారి స్వామి, నారా గౌడ్, బి. బాల్ నర్స్, గుర్రాల రమేష్, మహేష్ శర్మ




అనంతరం పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ ఆధ్యాత్మిక పర్యటన స్నేహబంధాన్ని మరింత బలపరిచిందని సభ్యులు తెలిపారు.

# సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జడ్పీహెచ్ఎస్‌లో ఘన సన్మానం





**గాంధారి, జనవరి 1 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చేద్మల్ తాండ స్థానిక ఎన్నికల్లో ప్రజల విశ్వాసం పొందుతూ సర్పంచ్‌గా ఎన్నికైన బస్సీ దేవిసింగ్, ఉపసర్పంచ్‌గా గెలుపొందిన ప్రవీణ్ కుమార్‌లకు చేద్మల్ తాండ జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజల తీర్పుతో వచ్చిన బాధ్యతను నూతన ప్రజాప్రతినిధులు సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. గ్రామాభివృద్ధి, పాఠశాల సౌకర్యాల మెరుగుదల, విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం దిశగా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు%--%విద్యా సంస్థల మధ్య సమన్వయం గ్రామ ప్రగతికి బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సేవ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొని నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన అభినందనలు తెలిపారు.

# గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ పై అవగాహన

**సదాశివనగర్, జనవరి 01 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టి జీ బి) ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాజాత రూపంలో కళాకారులు పాటలు, నాటికల ద్వారా బ్యాంక్ ఖాతా ప్రాధాన్యత, పొదుపు అవసరం, డిజిటల్ లావాదేవీల ప్రయోజనాలు గురించి వివరించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న వివిధ సేవలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ అనూష మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా అనేక రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా ప్రభుత్వానికి సంబంధించిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి



జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు టి జీ బి బ్యాంక్‌లో అందుబాటులో ఉన్నాయని, ఖాతాదారులు ఈ అవకాశాలను కోల్పోకుండా వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శివకుమార్, బ్యాంకు సిబ్బంది సాయిబాబా, ఖాతాదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పొలంలో తమ్ముడు పై అన్న దాడి

**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మోషంపూర్ గ్రామంలో గురువారం వ్యవసాయ పొలం వద్ద అన్నదమ్ములకు గొడవ, దాడి జరిగినట్లు రామారెడ్డి ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మోషంపూర్ గ్రామానికి చెందిన మంగలి కిషన్ పై అన్న మంగలి దత్తాద్రి గొడవ చేసుకున్నారు. దత్తాద్రి తమ్ముడు కిషన్ చేనులో అక్రమంగా దాడి చేసినందున మాట మాట పెరిగి గొడవకు దాడి తీసింది. దీంతో మంగలి కిషన్ అన్న మంగలి దతాద్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.




# ఎస్సార్ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**- ప్రముఖ మెజీషియన్ సంతోష్**





భిక్కనూరు జనవరి 1 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ మెజీషియన్ సంతోష్, ఆంగ్ల నూతన సంవత్సరాది%ళి2026రి% క్యాలెండర్ ను, మన ఊరు - మనబడి అధ్యుడు, విద్యాదాత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచర్ల ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల పాదయాత్ర



**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో వెలసిన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి సదాశినగర మండల కేంద్రం నుండి అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు కాలినడకన గురువారం కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు.

# ఘనంగా డా. పెరుమాండ్లు జన్మదిన వేడుకలు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 1**

బీబీపేట మండలంలోనీ యాడవరం గ్రామములో గల రఘునందన్ రావు సహకారంతో కొనసాగుతున్న అనాథ ఆశ్రమ పాఠశాలలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పెరుమాండ్లు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాథ పిల్లలు పెరుమాండ్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. అనంతరం అనాథ ఆశ్రమంలో నూతన సంవత్సరము సందర్భంగా పెరుమండ్లు ఆశ్రమంలోని అనాథ పిల్లలకు అన్నదానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి, ఎల్లా గౌడ్, స్వామి, లింగం,సిద్ధరాములు, సుధీర్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెలివరీల సంఖ్య పెంచాలి

## –డిప్యూటీ డిఎంహెచ్ఓ నర్సింగ్ చౌవాన్

**నాగిరెడ్డిపేట్,జనవరి01(ప్రజాజ్యోతి):**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెలివరీల సంఖ్య పెంచాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నర్సింగ్ చౌవాన్ సూచించారు.గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ, రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల శాతం పెరిగేలా వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.కుక్క కాటుకు,పాము కాటుకు సంబంధించిన వ్యాక్సిన్‌లతో పాటు రోగులకు కోసం అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.24 గంటలు పని చేసే పీహెచ్‌సీల్లో డెలివరీల సంఖ్యను పెంచాలన్నారు. మొదటి కాన్పు, ఆరోగ్యంగా ఉన్న కేసులను స్థానిక పీహెచ్‌సీల్లోనే చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో



కొంత స్టాఫ్ నర్స్ కొరత ఉందని వైధ్యాధికారి డిప్యూటీ డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లగా నాగిరెడ్డిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు స్టాఫ్ నర్సుకు గాను ఒక్కరే ఉన్నారని జిల్లా అధికారులు దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 రాత్రి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 130 మంది పట్టుబాటు: పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 1 (ప్రజా జ్యోతి)**
నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి జిల్లావ్యాప్తంగా పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 130 మంది వాహనదారులు పట్టుబడ్డారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలిపారు.నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లు మరియు నిజామాబాద్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు నివారించడంతో పాటు ప్రజల ప్రాణభద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం కలిగే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించిన కమిషనర్, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా చట్టాలను పాటిస్తూ, తమ భద్రతతో



పాటు ఇతరుల ప్రాణాలు కాపాడేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# నిజామాబాద్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభం

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి: పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

**నిజామాబాద్ రూరల్: జనవరి, 1 (ప్రజా జ్యోతి)**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కరపత్రాలు, పోస్టర్లను పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్, శ్రీమతి జి. దుర్గా ప్రమీల మరియు జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ గార్లు కలిసి విడుదల చేశారు.జనవరి 1 నుంచి జనవరి 31 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రహదారులపై ప్రయాణించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలోఅదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ బస్వరెడ్డి,అదనపు డీసీపీ (ఏఆర్) శ్రీ రామ్‌చందర్ రావు,శ్రీ జే. ఉమామహేశ్వరరావు,
జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు బి. శ్రీనివాస్, కిరణ్ కుమార్, నాగలక్ష్మి, అజయ్ కుమార్ రెడ్డి,మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు,ట్రాఫిక్ ఏసీపీ శ్రీ మస్తాన్ అలీ,నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు,ట్రాఫిక్ సీఐ శ్రీ పి. ప్రసాద్,రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఈదార్ జిల్లా మేనేజర్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే ప్రమాద రహిత సమాజం సాధ్యమని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# తాగునీటి కోసం నూతన బోరు ఏర్పాటు

**నాగిరెడ్డిపేట్, జనవరి01(ప్రజాజ్యోతి)(**

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామంలో చర్చి నీటి సమస్య ఉందని గ్రామస్థులు సర్పంచ్దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారం దిశగా సర్పంచ్ బుర్రకాయల రోజాబాబు గురువారం బోర్ త్రవ్వక పనులు ప్రారంభించారు .నీటి సమస్యపై వెంటనేస్పదించిన సర్పంచ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవికుమార్,గ్రామా అధ్యక్షుడు లింగం,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాప్ తనిఖీ



**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట్ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి డిసిఓ, మండల వ్యవసాయ అధికారిని భాను శ్రీ, గురువారం ఫాక్స్ (పిఎసిఎస్ పరిధిలోని) షాప్ ను సందర్శించడం జరిగింది. డిసిఒ మాట్లాడుతూ ఎరువులు అమ్మే డీలర్లు సేల్ రిజిస్టర్ మరియు స్టాక్ బోర్డ్ రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

**మాచారెడ్డి జనవరి 01(ప్రజాజ్యోతి)**
గురువారం గజ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో గల శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో మరుగు దొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్య క్రమం లో పాల్గొన్న సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్, ఉపసర్పంచ్ బిక్షపతి నాయక్, మరియు దేవస్థానం చైర్మన్ రాజమౌళి గుప్తా, డైరెక్టర్స్ అదేవిధంగా పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 01. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి మున్సిపాల్ 13 వ వార్డ్ టేక్రియల్ గ్రామానికి చెందిన శివాలయ సన్నిధానం స్వాములు 41 రోజులు దీక్ష తీసుకొని గురువారం కామారెడ్డి అయ్యప్ప స్వామి గుడి లో ఇరుముడి కట్టుకొని శబరిమల కు బయలుదేరారు ఈ కార్యక్రమంలో పెద్ద పోతన్నగారి రాజేష్ గురు స్వామి, పెద్ద ఓబ్లేష్ గురు స్వామి, మల్లుపేట రమేష్ గురు స్వామి, బోదేపల్లి చిన్న ఓబ్లేష్ గురు స్వామి, కాసార్ల నరేష్ స్వామి, చెవిటి వేణు స్వామి,పెద్ద పోతన్న గారి రాహుల్, మెడుదుల అశోక్ మరియు రాము, రాజేందర్, సంతోష్, నరేందర్, రాకేష్, నరేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సిరికొండ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకుల మర్యాదపూర్వక భేటీ

**నిజామాబాద్ రూరల్: జనవరి,1 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ను సిరికొండ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి గౌరవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ వార్డు సభ్యులు అల్లిపురం కిషన్, కనుగొందుల మురళి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారా బోయిన శ్రీనివాస్, మాజీ మండల మైనార్టీ అధ్యక్షుడు అన్సారి, అన్నెలదేవి చిన్న రాజన్న, బేల్దారి ఆశన్న, తోట బాల్ రాజ్, మాజీ ఎంపీపీ బోయిడి మంజుల ప్రకాష్, మాజీ ఉపసర్పంచి బాడాల గంగాధర్, పల్లె రాజులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాజిరెడ్డి గోవర్ధన్ తన శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో రూరల్ నియోజకవర్గ అభివ ృద్ధికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రశంసించారు. నూతన సంవత్సరంలో ఆయన ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాసేవ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా



కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ భేటీ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధి, స్థానిక సమస్యలపై కూడా చర్చించినట్లు సమాచారం. సన్మానానికి స్పందించిన బాజిరెడ్డి గోవర్ధన్ తనను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఆయన తెలిపారు.

# దూదేకుల సంఘము కమిటీ ఎన్నిక.



**కమ్మర్ పల్లి జనవరి 1,ప్రజా జ్యోతి**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామం లో దూదేకుల ముస్లిం కమిటీని నూతనంగా ఎన్నుకోన్నారు. అధ్యక్షులు గా మహమ్మద్ రఫీ, అబ్దుల్ ఫారూఖ్ కు, దూదేకుల సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. దూదేకుల నూరు భాష రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజారుద్దీన్ ,మరియు దూదేకుల నూర్ భాషా నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు ,సయ్యద్ షాదుల్లా ,యూత్ అధ్యక్షులు మహమ్మద్ షారుక్ ,దూదేకుల నూర్ భాషా హైదరాబాద్ అధ్యక్షులు ,మహమ్మద్ సాదిక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు, సల్మాన్ ,ఇక్బాల్ ,అమీర్ సోహెల్, ముషారఫ్ ,ఆశరాఫ్, ఆదిల్ ,ఉబేదుల్ రెహమాన్లు, పాల్గొన్నారు

# సిరికొండ మండలంలో రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై జె. రామకృష్ణ హెచ్చరిక

**నిజామాబాద్ రూరల్: జనవరి, 1 (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి సిరికొండ మండలంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో రెండు కేసులు నమోదు చేసినట్లు సిరికొండ ఎస్సై జె. రామక ృష? తెలిపారు.

పెద్దవాల్గోట్ క్రాసింగ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులకు చిక్కారని ఆయన వివరించారు. వీరిలో ఒకరు భీంగల్ మండలం గోనుగొప్పుల గ్రామానికి చెందినవారిగా, మరొకరు పెద్దవాల్గోట్ గ్రామానికి చెందినవారిగా గుర్తించినట్లు తెలిపారు. ఈ ఇద్దరిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి, రూ.10, వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై జె. రామక ృష? మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు పలు మార్లు ప్రకటనల ద్వారా, పత్రికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు వాహనదారులు వాటిని పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు



వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. "మందు తాగితే బండి నడపకండి%ా% మీ కుటుంబం సురక్షితంగా ఉండాలంటే మందు తాగకుండా వాహనాలు నడపండి. రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడండి" అంటూ ఎస్సై వాహనదారులకు సూచించారు.

ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై జె. రామక ృష? స్పష్టం చేశారు

# ముంబైకారులైన మూలనివాసి మాలజీకి గుర్రం నరేష్ మహారాజ్ శాలువతో సన్మానం



**కమ్మర్ పల్లి జనవరి 1,ప్రజా జ్యోతి.**

ముంబై మహానగరంలో వలసవాదులుగా ఉంటున్న మోర్తాడ్ మండలం పాలెం గ్రామ వాస్తవ్యులు మూలనివాసి మాలజి కి కమ్మర్పల్లి మండలం అమీర్ నగర్ వాసి బహుజనవాది సామాజిక ఉద్యమకారుడు గుర్రం నరేష్ శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా గుర్రం నరేష్ మాట్లాడుతూ మూలనివాసి మాలజి గారు ఏ సందర్భంలో నైన ముంబై నుంచి తెలంగాణకు వచ్చిన ప్రతిసారి ఏదోక బహుజనవాద కార్యక్రమాలు బుద్ధుడు, సావిత్రిమాయి పూలే, పెరియార్, అంబేద్కర్, కాన్షిరాం లాంటి మహనీయులే గాకుండా అనేకమైన సూర్తిదాయక, ఆదర్శవంతమైన ఆచరణీయమైన బహుజనుల ఐక్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ బీసీ ఎస్సి ఎస్టీలను ఐక్యం చేస్తూ కార్యక్రమాలు చేపట్టుతారు. ఐతే చేపట్టి మరుగున ఉన్న చరిత్రలను సమాజానికి తెలిసేటట్లు భావజాల కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తింపుగా గుర్రం నరేష్ ఎం.మాలజీ కి సన్మానిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అంగులి మాలజీ, మామిడి రాజు, గట్టు భరత్, బండి నారాయణ పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్‌నగర్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## అభివ ృద్ధి, ఐక్యతతో ముందుకు సాగాలి: సర్పంచ్ జీల మల్లేష్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం హుస్సేన్‌నగర్ గ్రామ సర్పంచ్ జీల మల్లేష్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, సమ ృద్ధి నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జీల మల్లేష్ మాట్లాడుతూ, గ్రామ అభివ ృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత సంవత్సరం సర్పంచ్ గా గెలిపించడానికి గ్రామ ప్రజలు అందించిన సహకారం అభినందనీయమని తెలిపారు. రానున్న సంవత్సరంలో తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, విద్యుత్, వీధిదీపాలు, పల్లె ప్రగతి పనులు మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి క ృషి చేస్తామని అన్నారు. గ్రామంలో ఐక్యత, పరస్పర గౌరవం, సహకారం కొనసాగితేనే అభివ ృద్ధి సాధ్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పారదర్శకంగా అమలు చేయడమే తన బాధ్యత అని తెలిపారు. యువత విద్య, ఉపాధి దిశగా ముందుకు సాగాలని, మహిళలు స్వావలంబన సాధించేలా గ్రామ పంచాయతీ ఎప్పుడూ సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. నూతన సంవత్సరం గ్రామానికి మరింత ప్రగతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, గ్రామస్తులందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో హుస్సేన్‌నగర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తానని సర్పంచ్ జీల మల్లేష్ స్పష్టం చేశారు.



# నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**ఇందల్వాయి, జనవరి 1,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి స్టేషన్ తాండ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ భారతి, జగత్ సింగ్ పవర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కోరారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్ తాండ సెక్రెటరీ పాండు నాయక్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్, అంగన్వాడి టీచర్ విదుశి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అనాథాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు

## పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు, పండ్ల పంపిణీ: పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య







**నిజామాబాద్ రూరల్: జనవరి, 1 (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ గురువారం నగరంలోని పలు అనాథాశ్రమాలను సందర్శించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా అనాథాశ్రమాల్లోని చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ కమిషనర్ పిల్లలతో స్నేహపూర్వకంగా మమేకమై వారి విద్య, భవిష్యత్తు లక్ష్యాలపై మాట్లాడారు. పిల్లలు విద్యలో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. సమాజంలోని ప్రతి చిన్నారికి మంచి భవిష్యత్తు ఉండాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన భరోసా ఇచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. ఈ సందరరేగా చిల్డ్రన్స్ హోమ్ ఫర్ గర్ల్స్ (బాల సదన్), శిశు గ ృహ స్పెషలైజ్డ్ అడాప్షన్ సెంటర్, హియరింగ్ ఇంపెయిర్డ్ అనాథాశ్రమాలను ఆయన సందర్శించి అక్కడి సదుపాయాలు, పిల్లల సంరక్షణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ జి. బస్వారెడ్డి, టౌన్%--%4 ఎస్‌హెచ్‌ఓ శ్రీ సతీష్ కుమార్, టౌన్%--%3 ఎస్ఐ శ్రీ హరిబాబు, అనాథాశ్రమాల సూపరింటెండెంట్లు వినోద, శోభారాణి, అనిత తదితరులు పాల్గొన్నారు. పోలీసు శాఖ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పిల్లల్లో నూతన ఉత్సాహం నింపిందని అనాథాశ్రమ నిర్వాహకులు తెలిపారు

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## సబ్ కలెక్టర్ వికాస్ మహాతో.



**రెంజల్, జనవరి 01(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలో గల జడ్పిహెచ్ఎస్ పాఠశాలను బుధవారం రోజున సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన బేస్ లైన్ మిడ్డెన్ల అమలు తీరును పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయుల పనితీరు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని అడిగి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సబ్ కలెక్టర్ వికాస్ మహాతోను సర్పంచ్ లలిత హనుమండ్లు ఉపాధ్యాయ బ ృందం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయ బ ృందం తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో యువకుడు మృతి



**ఇందల్వాయి, జనవరి 1, ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని గండి తండా గ్రామానికి చెందిన బోనోత్ రాజు, తండ్రి మోతిలాల్, వయసు (34), ఎస్టీ లంబాడా వ ృత్తి వ్యవసాయం, గురువారం సాయంత్రం పాము కాటుతో యువకుడు మ ృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తన పొలంలో గడ్డి మందు (పురుగుల మందు ) పిచికారి చేయడానికి పొలానికి వెళ్లగా సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పొలానికి గడ్డి మందు పిచికారి చేస్తున్నప్పుడు తన భర్త ను పాము కాటు వేసి ఉండవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# ఎడపల్లి సర్పంచ్ కు బాలికల గురుకులం సన్మానం.

**బోధన్ జనవరి 01 (ప్రజాజ్యోతి)**

నూతనంగా ఎన్నికైనటువంటి ఎడపల్లి గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ను గురువారం స్థానిక బాలికల గురుకులం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బ ృందం మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా గురుకులంలో నెలకొన్న వివిధ సమస్యలను ప్రిన్సిపాల్ సర్పంచ్ ద ృష్టికి తీసుకెళ్లారు. వాటిని సానుకూలంగా పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ రాంచందర్ హామీ ఇచ్చారు. గురుకులం అభివ ృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సిరికొండ మండలంలో సంచారజాతుల ఆల్ కమిటీకి తొలి రిజిస్ట్రేషన్

## 2026 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ నంబర్ 1/2026 రావడంతో సంబరాలు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలో మొట్టమొదటిగా 2026 సంవత్సరానికి సంబంధించిన సంచారజాతుల ఆల్ కమిటీకి రిజిస్ట్రేషన్ నంబర్ 1/2026 రావడంతో తెలంగాణ చౌరస్తాలో కమిటీ సభ్యులు బాణాసంచా కాల్చుతూ ఆనందోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందరరేగా కమిటీ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ, తమ కుల గుర్తింపు తెలియకపోవడం వల్ల వెనుకబడిన సంచార జాతులకు చెందిన వడ్డెర, మందుల, సార్థకల్ల, ఎరుకల కులాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత సంవత్సరం ఈ వర్గాల వారిని ఏకతాటిపైకి తెచ్చి ఒక కమిటీగా ఏర్పాటు చేశామని, ఆ క ృషికి ఫలితంగా నూతన సంవత్సరం రోజు 01-01-2026న ఆల్ కమిటీకి




అధికారికంగా రిజిస్ట్రేషన్ నంబర్ లభించిందని పేర్కొన్నారు.

ఈ రిజిస్ట్రేషన్ ద్వారా సంచార జాతులకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఇది తమకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఇకపై సంచార జాతుల సమస్యలను ఐక్యంగా పోరాడుతూ ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కమిటీ క ృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు తిరుపతి, ఇతర సభ్యులు, సంచార జాతులకు చెందిన పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంబరాల్లో భాగమయ్యారు.

# ప్రభుత్వ సలహాదారును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బోధన్ జనవరి 01 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన ద ృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాంధారి హన్మంత్ రెడ్డి, క ృష? రెడ్డి, సంజయ్, ఎజాస్ తదితరులు ఉన్నారు.



# విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యసంఘాల కీలక పాత్ర

## సబ్ కలెక్టర్ వికాస్ మహతో


**బోధన్ జనవరి 01 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్‌ను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గారు ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ సంఘాలు విద్యా రంగ అభివ ృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల ఐక్యతతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం సంఘాలు నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో (%ూఋఖూ%) మండల అధ్యక్షులు ఎన్. సంజీవ్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎం.డి. సలీం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలచంద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల కాషియర్ వహీద్, సెక్రటరీ ఇస్సాక్



పాషాతో పాటు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను సబ్ కలెక్టర్ అభినందించారు.

# చౌట్ పల్లి లో సంతోషి మత అమ్మవారికి కుంభాభిషేకం.





కమ్మర్ పల్లి జనవరి 1,ప్రజా జ్యోతి

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో గురువారం రోజు నా శ్రీ ఉమా పార్థివ కోటిలింగేశ్వర దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతి మహాస్వామి హంపి పీఠాధిపతి కరకమలములచే శ్రీ గాయత్రి ప్రత్యంగిరా సంతోషిమాత అమ్మవార్లకు 108 అష్టోత్తర శత కలశ కుంభాభిషేకము పంచామ ృత అభిషేకము సహస్ర ప్రత్యంగిరా మహా మంత్ర యజ్ఞము జరిగింది. ఇట్టి కార్యక్రమములో వివిధ పుణ్యక్షేత్రాల నుండి వచ్చిన వేద పండితుల మంత్రాచారణ మధ్య జరిగింది. పరిసర గ్రామాల జిల్లాల నుండి వచ్చిన భక్తులకు స్వామివారి అన్న ప్రసాదము హంపి స్వామి వారు ఆశీస్సులు ఇచ్చారు. ఆలయ ధర్మకర్తలు భువన గంగా ప్రసాదు దీక్షితులు మాట్లాడుతూ వచ్చే పుష్య పౌర?మి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా కోటిలింగేశ్వర స్వామికి 108 కలశాలచే కుంభాభిషేకము మరియు సహస్ర ప్రత్యంగిరా మంత్ర యజ్ఞము పూరా?హుతి ఉంటుందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ ఆస్తుల ధ్వంసం బాధాకరం

## కుర్నపల్లి గ్రామ సర్పంచ్ పరిగే సాయిలు



**బోధన్ జనవరి 01 (ప్రజాజ్యోతి)**

నూతనంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల పేర్లు చెడగొట్టేందుకు కొందరు కంకణం కట్టుకున్నారని, ఇది ఏమాత్రం మంచి పద్ధతి కాదని కుర్నపల్లి గ్రామ సర్పంచ్ పరిగే సాయిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు గ్రామ పంచాయతీకి సంబంధించిన నీటి మోటార్ల కేబుల్స్‌తో పాటు అందులోని ఆటోమేటిక్ పరికరాలను ధ్వంసం చేసి, పంచాయతీకి తీరని నష్టం కలిగిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విధమైన చర్యల వల్ల గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. గ్రామ అభివ ృద్ధి కోసం నూతన పాలకవర్గం నిజాయితీగా పనిచేస్తుంటే, దాన్ని అడ్డుకునేలా కొందరు కావాలనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం బాధాకరమని సర్పంచ్ సాయిలు పేర్కొన్నారు. ప్రజా ధనంతో ఏర్పాటు చేసిన పంచాయతీ ఆస్తులను ధ్వంసం చేయడం నేరమని, దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టాలని, దుండగులను గుర్తించి శిక్షించాలని కోరారు. గ్రామ



ప్రజలంతా అప్రమత్తంగా ఉండి పంచాయతీ ఆస్తులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన





**బోధన్ జనవరి 01 (ప్రజాజ్యోతి)**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం బోధన్ పట్టణంలోని ఇందూర్ మోడల్ పాఠశాలలో రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రహదారులపై ప్రయాణించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే ప్రమాద రహిత సమాజాన్ని సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ విద్యాసంస్థల అధినేత కొడాలి కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**గాంధారి, జనవరి 1 (ప్రజాజ్యోతి):**

గాంధారి పట్టణ ముదిరాజ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నికలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు డా. భట్టు విట్టల్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు రాజులు ముదిరాజ్, గాంధారి మండల అధ్యక్షులు రెడ్డి రాజు ముదిరాజ్, మండల నాయకులు సంగని బాలయ్య ముదిరాజ్, లైని రమేష్ ముదిరాజ్, నీల రవి ముదిరాజ్, సంగని బాబా ముదిరాజ్, అరిగె అంజయ్య ముదిరాజ్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ యూత్ గాంధారి పట్టణ అధ్యక్షులుగా లైని ప్రశాంత్ ముదిరాజ్ నియమించారు. ఉపాధ్యక్షులుగా సంగని నందు ముదిరాజ్, అరిగె వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా ముదువు సాయిబాబా ముదిరాజ్, ప్రధాన సలహాదారుగా గుర్జాల్ సతీష్ ముదిరాజ్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సంగని ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, కామెల్లి క ృష? ముదిరాజ్‌తో పాటు పలువురు ముదిరాజ్ సంఘ సభ్యులు, యువకులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

